batukammanews.com TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట

18 ఆగస్టు 2026
మంగళవారం

విద్యుత్ వినియోగదారులకు మరింత చేరువగా

## టీజీ ఎన్పీడీసీఎల్ ఏఐ వాట్సాప్

వాట్సాప్ చాట్ బాట్ కు ఏఐ అనుసంధానం

చాట్‌బాట్ ద్వారా 24/7 సేవలు

నిజామాబాద్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ రాజేశ్వర్

02



02

# కలుసుకుందాం...
# పరిచయాలు పెంచుకుందాం..

- డేటింగ్ యాప్స్‌ను దాటి ప్రత్యక్ష పరిచయాలకు ప్రాధాన్యం ఇస్తున్న యువత
- రకరకాల సోషలైజింగ్ ఈవెంట్స్‌కు హాజరు
- డిజిటల్ డేటింగ్‌తో తీవ్ర మానసిక అలసట
- ఫోర్బ్స్ హెల్త్ సర్వేలో 78-80శాతం మంది వెల్లడి
- ఆన్‌లైన్ చాటింగ్స్ వల్ల సమయం వృథా
- బంబుల్, టిండర్ 'ఇయర్ ఇన్ స్వైప్' నివేదికల ప్రకారం 82శాతం మందిది ఇదే అభిప్రాయం

హైదరాబాద్, బతుకమ్మ. :ఒకప్పుడు కొత్త పరిచయం కావాలంటే డేటింగ్ యాప్‌లు తెరిచేవారు. కానీ.. ఇటీవలికాలంలో అలాంటి స్క్రీన్ పరిచయాలపై ఆసక్తి క్రమంగా సన్నగిల్లుతున్నట్లే ఉంది. ఇటీవల విడుదలైన ఫోర్బ్స్ హెల్త్ సర్వే ప్రకారం 78-80శాతం మిల్లీనియల్స్, జెన్ జీ యువత తాము డిజిటల్ డేటింగ్ వల్ల తీవ్రమైన మానసిక అలసటకు గురవుతున్నామంటున్నారు. అలాగే డేటింగ్ యాప్‌లు బంబుల్, టిండర్‌లు విడుదల చేసిన 'ఇయర్ ఇన్ స్వైప్' నివేదికల ప్రకారం హైదరాబాద్ సహా మెట్రో నగరాల్లో దాదాపు 82శాతం మంది సింగిల్స్ ఆన్‌లైన్‌లో చాటింగ్‌ల వల్ల మానసిక ప్రశాంతత దెబ్బతింటుందని, సమయం వృథా అవుతుందని చెబుతున్నారు. ప్రత్యక్షంగా కలుసుకుని మాట్లాడి, ఆ తర్వాత ఆ పరిచయాన్ని ఎంతవరకూ తీసుకెళ్లాలో నిర్ణయించుకుంటున్నారు. దీంతో.. కాఫీ టేబుల్స్ కలయికకు వేదికలవుతున్నాయి. బోర్డ్ గేమ్స్ పరిచయాలకు ఆలంబనగా మారుతున్నాయి. పుస్తకాల గురించిన చర్చలు... పెయింటింగ్‌తో పదనిసలు.. తెలియని వాళ్లతో చిన్న ట్రిప్పులు ట్రెండ్‌గా మారుతున్నాయి.

### మ్యాచ్ కోసం కాదు.. మనుషుల కోసం..

డేటింగ్ అనగానే ఇప్పటికీ ఎన్నో యాప్‌లు... వెబ్‌సైట్‌లు.. వాటిలో కనిపించే అందమైన యువతీయువకుల చిత్రాలు, ఆకర్షణీయమైన ప్రొఫైల్స్ ఊరిస్తూ ఉంటాయి. నచ్చితే స్వైప్.. అభిరుచులు కలిస్తే చాటింగ్.. ఆ తరువాత ప్రత్యక్ష పరిచయం.. ఇలా సాగేది. కానీ ఫేక్ ప్రొఫైల్స్ పెరిగిపో వడం, ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్ల కోసం అకౌంట్లు సృష్టించడం, సైబర్ స్కామ్స్ వల్ల ఇప్పుడు డేటింగ్ యాప్‌లంటేనే భయపడే స్థితికి చాలా మంది వచ్చేశారు. దీనికి తోడు, ఒక పరిచయాన్ని నిలబెట్టుకోవ డానికి గంటల తరబడి చాటింగ్ చేసేంత తీరిక కూడా ఉండటం లేదు. అందుకే "ముందు కలుద్దాం.. మాట్లాడుకుందాం.. తరువాత పరిచయం ఎంత వరకూ తీసుకువెళ్లాలో చూద్దాం" అనే ఆలోచనతో ఆఫ్‌లైన్ మీట్ అప్స్ అంటున్నారు. సోషల్ సెయిలర్, ది హ్యాపీ అవర్, స్మాల్ వరల్డ్, లెట్స్ సోషలైజ్ లాంటి కమ్యూనిటీలు వారాంతాలలో నిర్వహించే సింగిల్స్ మీటప్స్, స్పీడ్ డేటింగ్, స్పీడ్ ఫ్రెండింగ్, సోషల్ మిక్సర్స్, బోర్డ్ గేమ్స్, ఇతర యాక్టివిటీ ఆధారిత కార్యక్రమాలకు క్యూ కడుతున్నారు. ఈ తరహా కార్యక్రమాలకు వచ్చేవారి ప్రొఫైల్‌ను ధ్రువీకరించాకే ప్రవేశం ఉంటుంది కాబట్టి దానికోసం ప్రత్యేకంగా సమయం వృథా కాదన్నది చాలా మంది యువత అభిప్రాయం. "ఒకప్పుడు మీకు ఎవరు నచ్చుతారనేది ప్రశ్న.



## టీమ్స్‌ను పరిశీలించిన సీఎం, మంత్రులు

హైదరాబాద్, బతుకమ్మ :హైదరాబాద్ సనత్‌నగర్‌లో నిర్మించిన అత్యాధునిక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌ను ప్రారంభించిన తర్వాత ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించారు. కార్డియో, రీనల్, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సైన్సెస్ విభాగాల్లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన ఆపరేషన్ థియేటర్లు, పోస్ట్ఆపరేటివ్ వార్డు, ట్రామా విభాగం, ఐసీయూ వంటి విభాగాలను మంత్రులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు.చికిత్స కోసం వచ్చే వారి నమోదు, రిసెప్షన్‌లో టోకెన్ డిస్పెన్సర్ యంత్రం పని తీరు, ఓపీ కౌంటర్ పనితీరును పరిశీలించారు.

02





## పోలీస్ ప్రజావాణికి 31 ఫిర్యాదులు

ఫిర్యాదులను స్వీకరించిన పోలీస్ కమిషనర్



02

నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ఫిర్యాదుదారుల వద్ద 31 ఫిర్యాదులను స్వీకరించారు. వారి సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.

# కలుసుకుందాం.. పరిచయాలు పెంచుకుందాం ..

కానీ.. ఇప్పుడు మీతో ఏం చేయడం నచ్చుతుందన్నది ముఖ్యం. అందుకే నగరంలో యాక్టివిటీ ఆధారిత మీట్‌పలకు ఆదరణ పెరిగింది. ఓ పరిచయం స్నేహంగా మారవచ్చు.. మరింత దగ్గర బంధమూ కావొచ్చు. ఇక్కడ డేటింగ్ అనేది అప్రస్తుతం. మనకు నచ్చిన పనిచేస్తూ వెళ్తే మనకు నచ్చే మనుషులు ఎదురవుతారు" అంటున్నారు వారు.

డేటింగ్ అంటే, ఎన్నో భయాలు, మరెన్నో ఆలోచనలు మనసులో మెదులుతూ ఉంటాయి. అదే ఓ సా?ధారణ సమావేశం.. లేదంటే, ఒకే తరహా అభిరుచులు కలిగిన వారి కలయిక అంటే, ఎలాంటి అంచనాలు, ఒత్తిళ్లూ ఉండవు. పరిచయం సహజంగానూ మారుతుంది. ఈ భావనే జెన్ జీ మొదలు మిలీనియల్స్ వరకూ ఆఫ్‌లైన్ మీట్‌ప్పుకు జై కొట్టేలా చేస్తోంది. బంబుల్ ఇండియా డేటింగ్ ట్రెండ్ కూడా ఇదే చెబుతోంది. జెన్ జీలో ఎక్కువ మంది ఒకే తరహా ఆసక్తులను పంచుకోవడాన్ని సాన్నిహిత్యానికి ముఖ్యమైన రూపంగా చూస్తున్నట్లు పేర్కొంది. ఇప్పటి యువత అందం కంటే, అభిరుచి ముఖ్యమంటోంది. ఇది ఇటీవలి కాలంలో కనిపిస్తోన్న పెద్ద మార్పుగానే చూడాల్సి ఉంటుందన్నది ఈ రంగంలో ఉన్న వారిమాట. డేటింగ్ యాప్‌లో అయితే ముందు ఫోటో కనిపిస్తుంది.. అదే ఆఫ్‌లైన్ మీట్‌పలలో అయితే ముందుగా అవతలి వ్యక్తి కనిపిస్తారు. అదే పెద్ద తేడా! చాటింగ్‌లో ఆలోచనలకు మాస్క్ వేయొచ్చు. నేరుగా కలుసుకున్నప్పుడు అలా కుదరదు. ఎదుటి వ్యక్తితో ఉన్నప్పుడు మనం మనలా సహజంగా ఉండగలమా లేదా తెలిసిపోతుంది. ఇలా కారణాలేవైనాగానీ.. ఒకప్పుడు మనుషుల కోసం యాప్ ఓపెన్ చేసిన యువతే.. ఇప్పుడు మనసుల కోసం తలుపులుతెరుస్తుండటం గొప్ప మార్పే! ఇక్కడ ప్రేమ పుడుతుందో లేదో తెలియదు కానీ, మనిషికి మనిషి చేరువవుతున్నాడని మాత్రం వాస్తవం.

నో గిల్ట్ డచ్ కల్చర్‌తో ఖర్చులూ సమానం
డేటింగ్‌కు వెళ్లినప్పుడు బిల్లు ఎవరు కట్టాలనే సందిగ్గం ఉంటుంది. ఒక్కరే మొత్తం చెల్లించాలా, ఇద్దరూ పంచుకోవాలా.. అడిగితే ఏమవుతుందోనన్ మీమాంస వెంటాడుతూనే ఉంటుంది. మీట్‌పలలో అలాంటి సంకోచాలేమీ లేవు. ఎవరో ఒకరు బిల్లించే విధానం లేదిక్కడ. ఎవరి ఖర్చు వాళ్లదే! బిల్లు సగం... బాధ్యత సగం అనే భావన యువతను అమితంగా ఆకట్టుకుంటోంది. 'నో గిల్ట్ డచ్ కల్చర్' అని చెబుతున్న ఈ విధానం.. తొలిసారి అపరిచితులను కలిసినప్పుడు చాలా సౌకర్యవంతంగా ఉంటోందని చాలామంది చెబుతున్నారు.

# భక్తిశ్రద్ధలతో నాగపంచమి వేడుకలు..



ఇందల్వాయి ఆగస్టు 17 బతుకమ్మ :శ్రావణ మాసంలోని తొలి సోమవారం కావడంతో పాటు నాగుల చవితి రావడంతో మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో నాగపంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు, శివుడి పవిత్ర మాసం అయిన శ్రావణమాసం తొలి సోమవారం రోజు నాగుల పంచమి రావడంతో ఆల యాలు కిక్కిరిసిపోయాయి, శివాలయాలు పూర్తిగా ఓం నమశ్శివాయ నామస్మరణతో మారుమోగాయి, ఇందల్వాయి మండలం లోని వివిధ గ్రామాలలో భక్తులు ఆలయాలకు పోటెత్తారు, దీంతో అన్ని గ్రామాల్లో పండుగ వాతావరణం స్పష్టంగా కనిపించింది, ఇందల్వాయి మండలంలోని గన్నారం శివాలయం, తీర్మాన్ పల్లి శివాలయం, ఇందల్వాయి రామాలయం, శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం ప్రాంగణంలో భక్తులు అధిక సంఖ్యలో చేరుకొని పుట్టలో పాలు పోసే సాంప్రదాయాన్ని కొనసాగించారు, ఉదయం నుండే ఆవు పాల కోసం భక్తులు అన్వేషణ కొనసాగించగా ఇందల్వాయి స్టేషన్ ప్రాంతంలో రాంచందర్ అనే కిరణ దుకాణ యజమాని ఉచితంగా ఆవుపాలను భక్తులకు అందించారు, అలాగే జొన్న పేలాలను సైతం ఉచితంగా అందించడంతో భక్తులు ఆయన సేవను కొనియాడారు,





# విద్యుత్ వినియోగదారులకు మరింత చేరువగా టీజీ ఎన్పీడీసీఎల్ ఏఐ వాట్సాప్

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన, వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యంగా తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీ ఎన్పీడీసీఎల్) ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తోందని నిజామాబాద్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ పి. వి. రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా తమ సమస్యలను ఇంటి నుంచే తెలియజేసి అవసరమైన సేవలను పొందేలా సంస్థ అనేక డిజిటల్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు.ఇందులో భాగంగా 24 గంటలు, 7 రోజులు అందుబాటులో ఉండే వాట్సాప్ చాట్‌బాట్ సేవలను వినియోగించుకోవాలని వినియోగదారులను కోరారు. విద్యుత్ సంబంధిత ఫిర్యాదులు, సేవల వివరాలు, బిల్లింగ్, కొత్త విద్యుత్ సర్వీసు కనెక్షన్ తదితర అంశాలకు సంబంధించిన సమాచారాన్ని వాట్సాప్ ద్వారా సులభంగా పొందవచ్చని తెలిపారు.వాట్సాప్ చాట్‌బాట్ నంబర్: 87124 81489 అని వినియోగదారుల పై నంబర్‌ను తమ మొబైల్ ఫోన్‌లో సేవ్ చేసుకుని, వాట్సాప్‌లో హాయ్ అని మెసేజ్ పంపడం ద్వారా అందుబాటులో ఉన్న వివిధ సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. ఫిర్యాదుల నమోదు, బిల్లింగ్, కొత్త విద్యుత్ సర్వీసు కనెక్షన్, సోలార్ , కు సంబంధించిన సమాచారం తదితర సేవలను సులభంగా పొందవచ్చన్నారు. విద్యుత్ సరఫరాకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంస్థ టోల్‌ఫ్రీ నంబర్ 1912, ఏ ఐ వాట్సాప్ చాట్‌బాట్, మొబైల్ యాప్, వెబ్ సైట్ తదితర ఆధునిక సేవా మార్గాలను మరింత బలోపేతం చేసిందని తెలిపారు. వినియోగదారుల ఫిర్యాదులను నమోదు చేసి, వాటిని సంబంధిత అధికారులకు చేరవేయడంతో పాటు, పరిష్కార ప్రక్రియను సమర్థవంతంగా పర్యవేక్షించే విధంగా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. వినియోగదారుల సంతృప్తే సంస్థకు అత్యంత ప్రాధాన్యత అని, ప్రతి విద్యుత్ వినియోగదారుడికి వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత విస్తృతంగా వినియోగిస్తున్నామని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు డిజిటల్ సేవలను సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను సులభంగా నమోదు చేసుకోవాలన్నారు.

# ఒత్తిడి-నిద్రలేమి.. అసలు శత్రువులు!



జుట్టు సంరక్షణ అనగానే.. తలకు రాసుకునే నూనెలు, షాంపూలు, సీరమ్‌ల వైపే చూస్తారు. ఆ తర్వాత అమ్మమ్మల చిట్కాలు, ఇన్‌ఫ్లుయెన్సర్లు చెప్పే సూచనలూ పాటిస్తారు. అయితే, వీటికన్నా ముందుగా.. జీవనశైలి గురించి ఆలోచించాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. ఇటీవల 'ట్రయా' ఆధ్వర్యంలో అధ్యయనం నిర్వహించి.. జుట్టు ఆరోగ్యంపై ఒత్తిడి-నిద్రలేమి చూపుతున్న ప్రభావాన్ని బయటపెట్టారు. ఇందులో భాగంగా, దేశవ్యాప్తంగా దాదాపు ఐదు లక్షల హెయిర్ టెస్ట్‌లు చేసి, వాటి ఫలితాలను విశ్లేషించారు. వీరిలో సగానికి పైగా తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్నట్లు పరిశోధకులు వెల్లడించారు.

ప్రతి పదిమందిలో ముగ్గురు.. నిద్ర సమస్యలతో బాధపడుతున్నట్లు చెప్పుకొచ్చారు. ఈ రెండు కారణాల వల్లే జుట్టు ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటున్నదని వారు అంటున్నారు. అదే సమయంలో భారతీయ పురుషుల జీవనశైలిపై కూడా చర్చకు దారితీశారు. జుట్టు అనేది మన శరీరంలో ఓ భాగం. దాని ఆరోగ్యం మనం తీసుకునే పోషకాహారం, హార్మోన్లు, జీవక్రియ (మెటబాలిజం), విశ్రాంతితోపాటు మన మనసులోని మానసిక ఒత్తిడి లాంటి అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. పురుషుల విషయానికి వస్తే.. వారి జుట్టుపై నూనెలు, షాంపూల కన్నా.. వారి దినచర్యే ఎక్కువ ప్రభావం చూపుతుందని పరిశోధకులు పేర్కొంటున్నారు.

ఒత్తిడితో చిత్తు..
దీర్ఘకాలిక ఒత్తిడి శరీరాన్ని ఎప్పుడూ ఆందోళనలోనే ఉంచుతుంది. దీనివల్ల హార్మోన్ల స్థాయిలో మార్పులు వస్తాయి. అవి జుట్టు పెరగడం, వాటి ఆరోగ్యానికి తీవ్రమైన అంతరాయం కలిగిస్తాయి. ఫలితంగా.. వెంట్రుకలు నిర్జీవమై, రాలిపోతాయని పరిశోధకులు చెబుతున్నారు. పరిశోధనలో భాగంగా దాదాపు సగం మంది భారతీయులు ఒత్తిడితో సతమతం అవుతున్నట్లు తేలింది. అందులో హైదరాబాద్, చెన్నై, కోల్‌కతా, విజయవాడ, సేలం, కోయంబత్తూర్ లాంటి నగరాలు ముందువరసలో ఉన్నాయి.

నిద్ర పాత్ర..
శరీరం నిద్రలోనే తనను తాను రీచార్జ్ చేసుకుంటుంది. కణాల పునరుద్ధరణ, హార్మోన్ల నియంత్రణ, రోజంతా కలిగిన ఒత్తిడి నుంచి కోలుకోవడం లాంటివన్నీ నిద్రలోనే జరుగుతాయి. అయితే, నిద్రకు పదేపదే భంగం కలిగినప్పుడు.. ఈ పునరుద్ధరణ సమయం కూడా తగ్గిపోతుంది. దాని ప్రభావం జుట్టుపైనా కనిపిస్తుంది. తాజా అధ్యయనం ప్రకారం.. 29.4 శాతం మంది నిద్ర సమస్యలతో బాధపడుతున్నారు. ఇందులోనూ హైదరాబాద్, చెన్నై, కోయంబత్తూర్, విజయవాడ, విశాఖపట్నం నగరాలు టాప్ ప్లేస్‌లో ఉన్నాయి.

ఆశ్చర్యకమైన విషయం ఏమిటంటే.. ఒత్తిడి-నిద్రలేమి ఎక్కువగా ఉన్న నగరాలు జాబితా సరిపోలుతున్నాయి. అయితే, ఇది కేవలం కాకతాళీయం కాదనీ, ఒత్తిడి-నిద్రలేమి ఒకదానికొకటి ముడిపడి ఉంటాయని పరిశోధకులు అంటున్నారు. జుట్టు సంరక్షణ అనేది.. కీలకమైన జీవనశైలితోనే మొదలవ్వాలి. నిద్ర, ఒత్తిడే తన జుట్టు ఆరోగ్యానికి ప్రధాన కారణాలని బాధితులు అర్థం చేసుకోవాలి. లేకుంటే ఎలాంటి ఉత్పత్తులు వాడినా.. ఏ వైద్యుడిని సంప్రదించినా పెద్దగా ప్రయోజనం ఉండబోదు.

# టీమ్స్‌ను పరిశీలించిన సీఎం, మంత్రులు



ఆయా విభాగాల వైద్యులు, నర్సింగ్ సిబ్బందితో మాట్లాడారు. అత్యాధునిక వైద్య పరికరాలను పరిశీలించి వాటి పనితీరుపై అడిగి తెలుసుకున్నారు. నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా మంచి వైద్య సేవలు అందించాలని సూచించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంత్రులు దామోదర రాజనర్సింహా , కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , పొన్నం ప్రభాకర్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రి వెంట ఉన్నారు.

# పోలీస్ ప్రజావాణికి 31 ఫిర్యాదులు

అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల ఎస్.ఐ, సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేశారు.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవలను వినియోగించు కుంటూ వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని సీపీ వెల్లడించారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను వెంటనే పునరుద్ధరించాలి

## హైకోర్టు తీర్పును సాకుగా చూపి పేదింటి ఆడబిడ్డలకు అన్యాయం చేయొద్దు

## కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై బీఆర్ఎస్ నేతల ఆగ్రహం





నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఆదేశాల మేరకు, బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు సిర్ప రాజు ఆధ్వర్యంలో నిజామాబాద్ ధర్నా చౌక్‌లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా "సీఎం డౌన్ డౌన్ " అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. పేదింటి ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, ఆర్థిక భరోసాకు ప్రతీకగా నిలిచిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. హైకోర్టు తీర్పును సాకుగా చూపుతూ లక్షలాది పేద కుటుంబాలకు అండగా నిలిచిన సంక్షేమ పథకాలను రద్దు చేసే ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం పేద కుటుంబాల్లో ఆడబిడ్డ వివాహం ఎంతటి ఆర్థిక భారంగా మారుతుందో గుర్తించిన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 2014 అక్టోబర్ 2న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రారంభించారని గుర్తుచేశారు. ప్రారంభంలో రూ.51 వేలుగా ఉన్న ఆర్థిక సహాయాన్ని దశలవారీగా రూ.75,116కు, అనంతరం రూ.1,00,116కు పెంచి పేద కుటుంబాలకు అండగా నిలిచారని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో సుమారు 13 లక్షల మంది ఆడబిడ్డల కుటుంబాలకు రూ.13 వేల కోట్ల మేర ఆర్థిక సహాయం అందించారని, కరోనా వంటి తీవ్రమైన ఆర్థిక సంక్షోభ సమయంలో కూడా కళ్యాణ లక్ష్మి పథకాన్ని కొనసాగిస్తూ పేద కుటుంబాలకు భరోసా కల్పించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా రాజకీయ కక్ష సాధింపులను పక్కనపెట్టి, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను పూర్తిస్థాయిలో కొనసాగించాలని, పెండింగ్‌లో ఉన్న అర్హులైన లబ్ధిదారుల దరఖాస్తులను వెంటనే పరిష్కరించి ఆర్థిక సహాయాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ దండు నీతు కిరణ్ శేఖర్, మాజీ నూడా ఛైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సత్య ప్రకాష్, నవీద్ ఇక్బాల్, అబ్దుల్ మతీన్, జగత్ రెడ్డి ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువ నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# నల్సార్ యూనివర్సిటీ వివాదం బీసిఐ ఛైర్మన్ మెడకు..

## బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ రాజీనామా చేయాలంటున్న న్యాయవాదులు

హైదరాబాద్, బతుకమ్మ :నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా విద్యార్థుల వివాదం ఇప్పుడు మరో కీలక మలుపు తిరిగింది. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ ) ఛైర్మన్ మానన్ కుమార్ మిశ్రా రాజీనామా చేయాలని దేశవ్యాప్తంగా 700 మందికి పైగా సభ్యులున్న మూడు న్యాయవాదుల సంఘాలు డిమాండ్ చేశాయి. హైదరాబాద్‌లోని నల్సార్ యూనివర్సిటీ అఫ్ లా లో 2026 బ్యాచ్ విద్యార్థులు తమ కాన్వొకేషన్‌కు చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా సూర్యకాంత్‌ను ఆహ్వానించడంపై అభ్యంతరం వ్యక్తం చేసిన విషయం వివాదానికి దారితీసింది. విద్యార్థుల అభిప్రాయాలను నిరసనగా చూడకుండా, బీసీఐ మొదట 2026లో నల్సార్ నుంచి పట్టభద్రులయ్యే విద్యార్థులను రాష్ట్ర బార్ కౌన్సిళ్లలో అడ్వొకేట్లుగా నమోదు చేయకూడదని ఆదేశించింది. ఈ నిర్ణయం తీవ్ర విమర్శలకు దారితీసింది. కొద్ది కాలానికే బీసీఐ ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. అనంతరం మానన్ కుమార్ మిశ్రా విద్యార్థులకు క్షమాపణలు కూడా చెప్పారు. ఆగస్టు 15న విడుదల చేసిన సందేశంలో విద్యార్థుల భావాలు దెబ్బతిన్నట్లయితే తాను చింతిస్తున్నానని తెలిపారు.

ఈ వ్యవహారం సుప్రీంకోర్టు దృష్టికి వెళ్లింది. సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విద్యార్థులు శాంతియుతంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు ఉందని పేర్కొంది. బీసీఐ లేదా రాష్ట్ర బార్ కౌన్సిళ్లు విద్యార్థులు లేదా అధ్యాపకులపై బలవంతపు చర్యలు తీసుకోకుండా కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ , నేషనల్ అల్లీయన్స్ ఫర్ జస్టిస్ అకౌంటెబిలిటీ అండ్ రైట్స్ , క్వీర్ లాయర్స్ అసోసియేషన్ అనే మూడు సంఘాలు మానన్ కుమార్ మిశ్రా తక్షణమే బీసీఐ ఛైర్మన్ పదవికి రాజీనామా చేయాలి అని డిమాండ్ చేస్తున్నాయి. ఆయన రాజీనామా చేయకపోతే బీసీఐ లోని ఇతర సభ్యులు ఆయనపై అవిశ్వాస తీర్మానం తీసుకురావాలని కోరుతున్నారు నల్సార్ విద్యార్థులపై తీసుకున్న నిర్ణయానికి ఉపయోగించిన చట్టపరమైన అధికారాన్ని, విధానాన్ని పూర్తిగా సమీక్షించాలి. భవిష్యత్తులో న్యాయ విద్యార్థుల అభిప్రాయాలను, నిరసన హక్కును శిక్షించే విధంగా



నియంత్రణ సంస్థలు వ్యవహరించకూడదని వారు కోరారు.

"న్యాయ వ్యవస్థకు ఇది సిగ్గుచేటు" – న్యాయవాదుల ఆగ్రహం

ఈ మూడు సంఘాలు తమ ప్రకటనలో బీసీఐ నాయకత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాయి. న్యాయవాదుల వృత్తికి స్వతంత్రత, సమగ్రత, స్వయంప్రతిపత్తి అత్యంత ముఖ్యమని, ప్రజాస్వామ్యంలో అన్యాయంగా అనిపించిన విషయాలపై ప్రశ్నించే సంప్రదాయాన్ని న్యాయవాదుల వర్గం కాపాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నాయి. ఒక విశ్వవిద్యాలయ విద్యార్థులు ఒక ముఖ్య అతిథి విషయంలో తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసినందుకు, మొత్తం 2026 బ్యాచ్ భవిష్యత్తును ప్రభావితం చేసే విధంగా బార్ ఎన్‌రోల్‌మెంట్‌ను నిలిపివేయడం సమంజసమేనా? బీసీఐ తర్వాత తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవడం, ఆపై ఛైర్మన్ క్షమాపణ చెప్పడం వివాదాన్ని తాత్కాలికంగా చల్లార్చినా, బీసీఐ తీసుకున్న మొదటి నిర్ణయానికి బాధ్యత ఎవరిది? ఆ నిర్ణయం ఏ న్యాయపరమైన ఆధారంతో తీసుకున్నారు? సరైన విధానాన్ని అనుసరించారా? అనే ప్రశ్నలు ఇంకా కొనసాగుతున్నాయి. నల్సార్ పూర్వ విద్యార్థులు కూడా ఆ ఉత్తర్వు చట్టబద్ధతను సుప్రీంకోర్టులో ప్రశ్నించారు. అందుకే ఈ వివాదం ఇప్పుడు కేవలం నల్సార్ విద్యార్థులు వర్సెస్ బీసీఐ సమస్యగా కాకుండా, బెంగళూరు యూనివర్సిటీ కూడా ఈ వివాదం లో నల్సార్ కు వంత పాడడం జరిగింది ఇంకా ఎన్ని విశ్వ విద్యాలయాలు ఈ విద్యార్థులకు సంఘీభావం ప్రకటిస్తాయి అనేది వేచి చూడాలి ఇకపోతే విద్యార్థుల అభిప్రాయ స్వేచ్ఛ, న్యాయ వృత్తి స్వతంత్రత, నియంత్రణ సంస్థల అధికార పరిమితులు, సంస్థాగత జవాబుదారీతనం వంటి పెద్ద రాజ్యాంగపరమైన ప్రశ్నలను ఈ వివాదం లేవనెత్తింది.

# కళ్యాణ లక్ష్మి పథకం నిలిపివేయడంపై బీఆర్ఎస్ ధర్నా..

ఇందల్వాయి, బతుకమ్మ :తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాన్ని నిలిపివేయాలని హైకోర్టు తీర్పు మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ పథకాన్ని నిలిపివేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించగా అందుకు నిరసనగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు, పథకాన్ని అమలు చేయడం చేతకాకపోవడం వల్లే హైకోర్టు ద్వారా అమలు నిర్ణయాన్ని అడ్డుకుంటున్నారని ఆరోపించారు, తక్షణమే కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం అమలు చేయాలని టిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు, నిరుపేదలకు వరంగా మారిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాన్ని అమలు చేయలేక ప్రభుత్వమే నాటకలాడి ప్రైవేట్ వ్యక్తుల చేత ఫిల్ దాఖలు బి ఆర్ ఎస్ నాయకులు ఆరోపించారు, రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు,



# పేదలకు అండగా ప్రజాపాలన



చందూర్, బతుకమ్మ :ప్రజాపాలనలో భాగంగా పేదలకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా చేయూత పింఛన్ కోసం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కారేగాం తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ డా. రామావత్ లాల్ సింగ్, గ్రామ కార్యదర్శి సీతారాం ఆధ్వర్యంలో ప్రజల నుంచి చేయూత పింఛన్‌కు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అర్హులైన పేదలు, వృద్ధులు, ఇతర లబ్ధిదారులు పాల్గొని తమ దరఖాస్తులను అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ డా. రామావత్ లాల్ సింగ్ కోరారు. ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు గ్రామస్థాయిలో అందేలా గ్రామపంచాయతీ కార్యాలయం ద్వారా పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.



# గంగాదేవి పల్లిని సందర్శించిన నందిపేట్ మండల సర్పంచ్ లు



నందిపేట్, బతుకమ్మ :ఆదర్శ గ్రామం గంగాదేవిపల్లిని నందిపేట్ మండల సర్పంచ్‌లు సందర్శించారు. వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని గంగాదేవిపల్లి ఆదర్శ గ్రామాన్ని నందిపేట్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ఎర్రం లింగం నందిపేట్ మండల సర్పంచ్‌లు సందర్శించారు. 100% అక్షరాస్యత, సంపూర్ణ మద్యపాన నిషేధం, పూర్తి పారిశుధ్యం, స్వయం సమృద్ధి మరియు ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధిలో గంగాదేవిపల్లి దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పారిశుధ్య నిర్వహణ, ప్రజల భాగస్వామ్యం, స్వయం సమృద్ధి విధానాలను పరిశీలించి వివరాలను తెలుసుకున్నారు. గంగాదేవిపల్లి స్ఫూర్తితో నందిపేట్ మండల గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేద్దాం అన్నారు

# ఆవు పాలు పంపిణీ..



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : నాగుల పంచమి పురస్కరించుకుని రుద్రూర్ మండల కేంద్రంతో పాటు అంబం(ఆర్), చిక్కడపల్లి, రాణంపల్లి తదితర గ్రామాల్లో ఇందూరు గో సేవా సమితి, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత ఆవు పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ నాయకులు పార్వతి మురళి, గుండూరి ప్రశాంత్ గౌడ్, గాండ్ల సుభాష్, యువకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఫిలిప్పీన్స్ పర్యటనకు గల్ఫ్ ఎన్నారై అడ్వయిజరి కమిటీ



నిజామాబాద్, బతుకమ్మ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున గల్ఫ్ కార్మికుల స్థితిగతులు, వారి సంక్షేమం, వారు ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సోమవారం ఫిలిప్పీన్స్ (మానిలా)కు బయలుదేరారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, గల్ఫ్ ఎన్నారై అడ్వైజరీ కమిటీ సభ్యులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి తదితరులు పాల్గొంటున్నారు. గల్ఫ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవడంతో పాటు, వారి సంక్షేమానికి అవసరమైన చర్యలపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి తగిన సూచనలు అందించడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.

## ఘనంగా నాగ పంచమి వేడుకలు



జుక్కల్, బతుకమ్మ :జుక్కల్ మండలంలోని అన్ని గ్రామాల్లో నాగుల పంచమి పండుగను ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం నుంచి మహిళలు, ఆడబిడ్డలు పంచమి సందర్భంగా పాముల పుట్టలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆడిబిడ్డలు, మహిళలు సంతోషంగా ఉండాలని, ఆరోగ్యంగా ఉండాలని నాగుల పుట్టలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదమ్ములు కూడా సంతోషంగా ఉండాలని నాగుల పుట్టను ప్రత్యేక పూజలు చేశారు. నాగదేవత రైతులు, ప్రజలను,కుటుంబ సభ్యులకు చల్లగా ఆరోగ్యంగా ఉంచాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు. నాగుల పంచమి సందర్భంగా అన్నదమ్ములు సంతోషంగా ఉంటేనే కుటుంబం సంతోషంగా ఉంటుందని మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సమీకృత మండల కార్యాలయంలో ప్రజావాణి ప్రారంభం...




రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండల కేంద్రంలోని సమీకృత మండల కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ప్రజావాణిలో 19 శాఖల అధికారులు పాల్గొని ప్రజల నుంచి వచ్చిన సమస్యలపై వినతి పత్రాలను స్వీకరించారు. ఈరోజు నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం ఆరు వినతులు వచ్చాయని ఎంపీడీవో బాలగంగాధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తారాబాయి, ఎంపిడిఓ బాల గంగాధర్, మండల వ్యవసాయ అధికారి సాయి కృష్ణ, ఎంఈఓ రాంసింగ్, ఎంపిఓ అరవింద్, విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్, హౌసింగ్ ఏఈ సౌజన్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అజయ్, ఇరిగేషన్ ఏఈ సర్దార్, డిప్యూటీ తహసిల్దార్ సురేందర్ నాయక్, ఫారెస్ట్ అధికారి హుస్సేన్, మెడికల్ ఆఫీసర్ డా. అయేషా సిద్దిఖ, వెటర్నరీ అసిస్టెంట్ ఎండి.అహ్మద్ పాషా, ఐకెపి ఎపిఎం బసవంతరావు, ఏపీఓ రాజేశ్వర్, పంచాయతీరాజ్ ఏఈ పవణ్ తదితరులు పాల్గొన్నారు.




# కళ్యాణ లక్ష్మి, - షాదీ ముబారక్ పథకాలను వెంటనే అమలు చేయాలి





ఆర్మూర్, బతుకమ్మ :కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ఎత్తివేసేదుకు కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ ఆందోళనలు చేపట్టింది. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు కల్యాణ లక్ష్మీ -- షాదీ ముబారక్ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న జాప్యాన్ని నిరసిస్తూ ఆర్మూర్ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తహసీల్దార్ (వీ=ూ) కార్యాలయాల ఎదుట ఆందోళన చేపట్టి, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలిచే కల్యాణ లక్ష్మీ -- షాదీ ముబారక్ పథకాలను నిర్లక్ష్యం చేయడం సరికాదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమ పథకాలపై నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెండింగ్‌లో ఉన్న కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ ఆర్థిక సాయం వెంటనే విడుదల చేయాలని, భవిష్యత్తులో ఎలాంటి జాప్యం లేకుండా పథకాలను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు భరోసాగా నిలిచిన ఈ పథకాలను రాజకీయాలకు అతీతంగా కొనసాగించాలని, లబ్ధిదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నిరసన కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు.

# గోదావరిలో దూకి పంచాయతీ రాజ్ ఏఈ కుటుంబం ఆత్మహత్య

### ఒకే కుటుంబంలో ముగ్గురు బలవన్మరణం ... ఈత రావడంతో ప్రాణాలు దక్కించుకున్న మనువడు

### కూతురు పై వేధింపులు కారణమని సూసైడ్ నోట్

హైదరాబాద్, బతుకమ్మ :తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో విషాద ఘటన చోటుచేసుకుంది. నగరంలోని రోడ్డు కమ్ రైలు వంతెన పైనుంచి ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత పిఠాపురానికి చెందిన ఏఈ కుటుంబం గోదావరిలోకి దూకింది. పంచాయతీ రాజ్ విభాగం లో ఏఈ గా పని చేస్తున్న నూకరాజు, ఆయన భార్య, కుమార్తె, మనవడు నీటిలోకి దూకారు. ఈత రావడంతో, ఏఈ మనవడు ప్రాణాలతో బయటపడగా.. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మిగతా వారి కోసం పోలీసులు, అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. పిఠాపురంలో పంచాయతీరాజ్ ఏఈగా నూకరాజు పని చేస్తున్నారు. ఈ ఘటనకు గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాకినాడ రైఫిల్ షూటింగ్ ఆర్గనైజర్ షేక్ సాధిక్ ఖాన్ వేధింపుల కారణంగానే తమ కుటుంబం ఆత్మహత్యకు పాల్పడుతున్నట్టు ఏఈ నూకరాజు సూసైడ్ లెటర్లో పేర్కొన్నారు. తన అల్లుడు ఈ ఏడాది జులైలో మరణించిన తర్వాత కుమార్తెను షేక్ సాధిక్ ఖాన్ వేధిస్తున్నాడని వెల్లడించారు. ఆ వ్యక్తి కారణంగా తన కుమార్తెకు, మనవడికి ప్రాణహాని ఉందని.. ఈ కారణంతోనే తాము ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు తెలిపారు..



## ఈ నెల 20న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

### టియుసిఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :ఈ నెల 20 న జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా ను విజయవంతం చేయాలనీ టీయూసీఐ నాయకులు పిలుపు నిచ్చారు. సోమవారం నగరం లోని కోటగల్లి లో పోస్టర్లు ఆవిష్కరణ చేసారు.

ఈ సందర్భంగా టీయూసీఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.నరేందర్, ఎం.సుధాకర్ లు మాట్లాడుతూ కనీస వేతనాల సమస్య దేశంలోని ప్రతి కార్మికుడిని ప్రభావితం చేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నోటిఫై చేసిన చట్టబద్ధమైన కనీస వేతనాలు కార్మికులు, వారి కుటుంబాల వాస్తవ అవసరాలపై ఆధారపడి లేవన్నారు. తద్వారా లక్షలాది మంది కార్మికులు వారి కుటుంబ సభ్యులు గౌరవప్రద జీవన ప్రమాణాలను పొందలేకపోతున్నారన్నారు.

చట్టబద్ధమైన కనీస వేతనం అనేది నిజమైన అవసరాల ఆధారిత కనీస వేతనంగా ఉండాలని టియుసిఐ డిమాండ్ చేస్తుందన్నారు. 1957లో జరిగిన 15వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ నిర్దేశించిన శాస్త్రీయ నిబంధనలకు అనుగుణంగా, 1992లో సుప్రీంకోర్టు గుర్తించిన సూత్రాల ప్రకారం కనీస వేతనాలు నిర్ణయించాలన్నారు. కార్మికుడు జీవిత భాగస్వామి ఇద్దరు పిల్లలతో వారి బట్టలు పిల్లల విద్య, వైద్యం, వినోదం, పండుగలు తదితర ఖర్చులు, విద్యాపంలో తల్లిదండ్రుల పోషణ ఖర్చులు తీర్చుకునేలా వేతనాలు ఉండాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల నిజమైన అవసరాల ఆధారిత కనీస వేతనాన్ని నిర్ణయించాలని టియుసీఐ కోరుతుందన్నారు. మే 2026 లో ఉన్న రిటైల్ ధరల ఆధారంగా చట్టబద్ధమైన కనీస వేతనం నెలకు 39,373/- కోసం కార్మిక వర్గం ఉద్యమించాలని, ఈ డిమాండ్ తో ఈనెల 20న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వెంకన్న, డి.రాజేశ్వర్, సహాయ కార్యదర్శి బి. మల్లేష్, బి.కిషన్, జిల్లా నాయకులు బి.మురళి, డి.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 80 ఫిర్యాదులు



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 80 ఫిర్యాదులు అందాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, డీఆర్డీఓ సాయన్న, ట్రైనీ ఆర్డీఓ సందీప్, రూరల్ ఎస్.హెచ్.ఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చలో విద్యుత్ సౌధ పోస్టర్ల ఆవిష్కరణ

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : ఈ నెల 19న చలో విద్యుత్ సౌదా మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ రఘునందన్ పిలుపునిచ్చారు. సోమవారం విద్యుత్ ప్రగతి భవన్ వద్ద జిల్లా జేఏసీ నాయకులు చలో విద్యుత్ సౌదా మహా ధర్నా పోస్టర్ను ఆవిష్కరించారు. జేఏసీ చైర్మన్ మాట్లాడుతూ 19 న బుధవారం విద్యుత్ ఉద్యోగుల చలో విద్యుత్ సౌదా మహా ధర్నా కార్యక్రమానికి ప్రతి ఒక్కరు కూడా హాజరు కావాలని పిలుపునిచ్చారు. పెన్షనర్లకు సంబంధించిన పిఆర్సి 26 వేతన కమిటీ ఏర్పాటు చేయాలని, యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో ప్రైవేటీకరణను, ఆర్టిజన్లకు ఏపీ ఎస్సీబీ రూల్స్ అమలు చేయాలని, 1999 నుంచి 2004 పడిన ఉద్యోగులకు జిపిఎఫ్ టు ఈపీఎఫ్ పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని ఖాళీగా ఉన్నా పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, మహారాష్ట్ర మోడల్ ప్రకారం రైతు డిస్కౌంట్ ఏర్పాటు చేయాలని సాధారణ బదిలీలు చేపట్టాలని డిమాండ్ లతో విద్యుత్ ఉద్యోగులు తరలి రావాలని కోరారు. జేఏసీ ప్రధాన కార్యదర్శి పూదరి గంగాధర్ మాట్లాడుతూ టిజీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు ప్రతి ఒక్కరు ఉదయం 11 గంటలకు విద్యుత్ సౌదాలో బుధవారం చేపట్టిన మహా ధర్నా కు హాజరు కావాలి అని పిలుపు ను ఇచ్చారు.. జేఏసీ నాయకులు చైర్మన్ రఘునందన్, ప్రధాన కార్యదర్శి పి గంగాధర్, కన్వీనర్ ప్రసాద్ రెడ్డి, జి శ్రీనివాస్, తోట రాజశేఖర్ ,రాజేందర్రెడ్డి, గంగారాం నాయక్ పిరాజి చంద్రశేఖర్ ,నరేష్ రాజేందర్ గౌడ్ నిజాంబాద్ జిల్లాలోని అన్ని డివిజన్ల చైర్మన్లు జనరల్ సెక్రెటరీలు, కన్వీనర్లు, కో కన్వీనర్ అన్ని డివిజన్ నాయకులు పాల్గొన్నారు.





# ఎల్లారెడ్డి అభివృద్ధికి ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక చొరవ

## పెండింగ్ బిల్లుల విడుదల, 13 నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ల మంజూరుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి వినతి

ఎల్లారెడ్డి, బతుకమ్మ :ఎల్లారెడ్డి దనియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయడంతో పాటు, విద్యుత్ సమస్యల పరిష్కారానికి 13 నూతన విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరు చేయాలని కోరుతూ ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క కి ఎమ్మెల్యే మదన్ మోహన్ వినతి పత్రం అందజేశారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో నెలకొన్న తక్కువ వోల్టేజ్ సమస్యలు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు, భవిష్యత్‌లో పెరగనున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని 13 నూతన సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను ఎమ్మెల్యే ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను త్వరితగతిన విడుదల చేయాలని కోరారు.

**నూతన సబ్‌స్టేషన్ల ప్రతిపాదిత**

**ప్రాంతాలు:**

గోలి లింగాల గేట్ -- నాగిరెడ్డిపేట్ మండలం
గిద్ద - రామారెడ్డి మండలం
వెల్లుట్ల - ఎల్లారెడ్డి మండలం
సోమార్పేట్ - ఎల్లారెడ్డి మండలం
దుర్గం - గాంధారి మండలం
గౌరారం (కలాన్) - గాంధారి మండలం
గుర్జాల్ - గాంధారి మండలం
ధర్మారావుపేట్ - సదాశివనగర్ మండలం
కుప్రియాల్ - సదాశివనగర్ మండలం
తిమ్మోజీవాడి - సదాశివనగర్ మండలం
లింగంపల్లి - సదాశివనగర్ మండలం
మెంగారం - లింగంపేట్ మండలం
లింగంపల్లి ఖుర్ద్ - లింగంపేట్ మండలం

ఎమ్మెల్యే మదన్ మోహన్ అందించిన వినతి పత్రంపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పందించారు. పెండింగ్ బిల్లుల విడుదలతో పాటు 13 నూతన సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి, త్వరలోనే అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, అభివృద్ధి



పనులకు నిధులు సాధించేందుకు ఎమ్మెల్యే మదన్ మోహన్ చేస్తున్న నిరంతర కృషిపై నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బడులలో అసంపూర్తి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలి

. . . నాణ్యతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్ లను బ్లాక్ లిస్టులో పెడతాం

. . . వారం రోజుల్లోపు ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలి

. ..కలెక్టర్ తో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించిన ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాలను మరింతగా మెరుగుపర్చేం దుకు వీలుగా చేపట్టిన పనులను యుద్ధప్రాతిపది కన పూర్తి చేయించాలని ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని స్టేట్ చాంబర్ లో సోమవారం ఆయన కలెక్టర్ భవేష్ మిశ్రాతో కలిసి వివిధ శాఖల పనితీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. వివిధ పాఠశాలల్లో పెండింగ్ లో ఉన్న అసంపూర్తి పనులను గుర్తించి, విద్యార్థులు సంఖ్య, స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యతా క్రమంలో చేపట్టి పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎక్కడ కూడా తాగునీరు, టాయిలెట్స్ వంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. విద్యార్థుల ప్రయోజనాల విషయంలో ఎంతమాత్రం రాజీ పడకూడదని, నూటికి నూరు శాతం పనులు నాణ్యతతో జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్ లను బ్లాక్ లిస్టులో పెట్టాలని అధికారులకు సూచించారు. పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు అవసరమైన నిధుల విషయమై ఉన్నతాధికారులను సంప్రదించి మంజూరు చేయిస్తానని తెలిపారు. అయితే పనులను పూర్తి చేయించే విషయంలో నిర్లక్ష్యం వహించకుండా, విద్యార్థులకు అన్ని సదుపాయాలు అందుబాటులో



ఉండేలా చూడాలని హితవు పలికారు. మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణాలు, మరమ్మతుల కోసం వీబీజీరాంజీ పథకం కింద ప్రతిపాదనలు పంపాలని, నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చొరవ చూపాలన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు వారం రోజుల్లోపు ఏకరూప దుస్తులు (యూనిఫాంలు) పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని, స్వయం సహాయక సంఘాల ద్వారా యూనిఫాంలను వేగవంతంగా కుట్టించాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సూచించారు. ఉపాధ్యాయుల కొరత నెలకొని ఉన్న బడులలో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా బోధకులను ఏర్పాటు చేసి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించేలా కృషి చేయాలన్నారు. పౌర సరఫరాల శాఖ పనితీరును సమీక్షిస్తూ, డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై చేపట్టిన చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ఎంత మంది నుండి ఏమేరకు బకాయిలు రాబట్టగలిగారు, ఇంకా ఎంత మంది సీ.ఎం.ఆర్ కు సంబంధించిన బకాయిలు చెల్లించేందుకు సముఖంగా ఉన్నారు తదితర వివరాలను ఆరా తీశారు. బకాయిలు చెల్లించని మిల్లర్లకు నోటీసులు జారీ చేసి, రెవెన్యూ రికవరీ యాక్టు కింద కేసులు నమోదు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పంచాయతీ శాఖ పనితీరును సమీక్షిస్తూ, ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుధ్యం పనులు, తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా రోజువారీగా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే పంచాయతీ కార్యదర్శులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలోనూ ఇంటింటి చెత్తను వెంటదివెంట తరలించేందుకు వీలుగా డంపింగ్ యార్డ్ మల్టిపుల్ పాయింట్స్ ను ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ కు సూచించారు. సమీక్షా సమావేశంలో జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, డీ.ఎస్.ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం ప్రవీణ్, డీ.ఈ.ఓ పి.అశోక్, డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నాగేంద్ర నగర్ గ్రామానికి ఈరవత్రి అనిల్ రాక

బతుకమ్మ,ఏర్గట్ల; నాగేంద్ర నగర్ గ్రామాల్లో గల నాగేంద్రుడి ఆలయంలో గ్రామాభివృద్ధి కమిటీ గ్రామ పంచాయితీ సర్పంచ్ సందె రంజిత్ ఆధ్వర్యంలో నాగుల పంచమి చవితి వేడుకలు భక్తి శ్రద్ధలతో అంగరంగా వైభవంగా వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి వేడుకలలో బాల్కొండ మాజీ ఎమ్మెల్యే తెలంగాణ ఖనిజ అభివృధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ పాల్గొనడం జరిగింది. ఆయన భక్తి శ్రద్ధలతో నాగేంద్రుడి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడ ఉన్న పుట్టలో పాలు పోసి పూజా కార్యక్రమాలు చేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొని తన వంతుగా ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వేల్పూర్ ఏఎంసి చైర్మన్ ముత్యం రెడ్డి,వైస్ చైర్మన్ నర్సారెడ్డి, గ్రామ సర్పంచ్ సందే రంజిత్, ఆడెం గంగ ప్రసాద్,గుమ్మి ర్యాల ఉప సర్పంచ్ జైడి కిషోర్, జిల్లా కార్యవర్గ సభ్యులు మండల కార్యవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.



## టిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## రైతులకు సైనికులకు సన్మానం



బోధన్, బతుకమ్మ : టి ఎమ్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బోధన్ మండలం పెగడపల్లి గ్రామం గ్రామపంచాయతీ కార్యాలయంలో సైనికులకు వందనం రైతులకు నీరాజనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముగ్గురు సైనికులు సైనికులు బదూరి నర్సారెడ్డి ,ఆరి రామకృష్ణ, సార్గం సంజీవరెడ్డి, ముగ్గురు రైతులు మంద నర్సింలు, కామిరెడ్డి వెంకటస్వామి రెడ్డి, ఎస్ కే బాబు మియా లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ తాటి వీరేశం మాట్లాడుతూ అమ్మ నాన్నల ఆశీర్వాదంతో సామాజిక సహకారంతో ఇంతవరకు 106 మంది సైనికులను, 106 మంది రైతులను ,వారి వారి ప్రాంతాలలో సన్మానం చేశామన్నారు. ప్రజలలో దేశభక్తి పెంపొందించుట వారి సేవకు గుర్తింపు ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఇది నిరంతర ప్రక్రియ మా కుటుంబ సభ్యుల సహకారంతో దీన్ని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపాల్ లక్కంపల్లి సంజీవన్ రావు, బోధన్ వ్యాపారవేత్త షికారి గంగాధర్, స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు తోట శ్రీకాంత్, స్వచ్ఛంద సేవకులు రేఖ గిరిధర్ , సామాజిక కార్యకర్త చల్ల గంగాధర్, ఆర్గానిక్ వ్యవసాయంలో విశేష కృషి చేస్తున్న మాజీ సైనికుడు, వ్యవసాయ దారుడు, వడ్డేపల్లి జై జవాన్ ఆ గ్రూప్ ఫారం నిర్వాహకులు నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న సదాశివ నగర్ పోలీసులు

30 నిమిషాల్లో స్పందన .



సదశివా నగర్, బతుకమ్మ : తన కుమారుడు తనకు తెలియకుండా డబ్బులు తీసుకుంటున్నాడని. డయల్ 100 కు కాల్ చేయగా. స్పందించిన సదాశివ నగర్ పోలీస్.తల్లికి నగదు తిరిగి అందించారు. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సదాశివనగర్ గ్రామానికి చెందిన తన అనుమతి లేకుండా కుమారుడు బలవంతంగా ?3,500 నగదు తీసుకుని వెళ్లిపోవడంతో, ఒక తల్లి పోలీసుల సహాయం కోసం 100 నంబర్‌కు కాల్ చేశారు.సమాచారం అందిన వెంటనే పిసి 2963. సిహెచ్ వినయ్ రెడ్డి. హెచ్ జి 530 స్వామి సంఘటనా స్థలానికి చేరుకుని, బాధితురాలి నుంచి కుమారుడి వివరాలు సేకరించారు. గాలింపు చేపట్టి సదాశివనగర్ బస్సు స్టాండ్ సమీపంలో అతన్ని గుర్తించారు.కేవలం 30 నిమిషాల్లోనే 3,500 నగదును స్వాధీనం చేసుకుని బాధితురాలికి తిరిగి అప్పగించారు. కుమారుడిని తీవ్రంగా హెచ్చరించి, ఇకపై ఇలాంటి ఘటనలకు పాల్పడవద్దని సూచించి వదిలిపెట్టారు. ప్రజలకు భరోసా... బాధితులకు అండగా... వేగవంతమైన పోలీస్ సేవలకు మరో నిదర్శనంగా నిలిచారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల బీసీ హాస్టల్ వార్డెన్ తొలగించాలి

### మాజీ పిడిఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు వాసరి సాయినాథ్



డిచ్ పల్లి, బతుకమ్మ :డిచ్ పల్లి ప్రజవాణి వేదికలో ప్రభుత్వ జూనియర్ కళాశాల బీసీ సంక్షేమ హాస్టల్ వార్డెన్ ను తొలిగించాలని విద్యార్థులు పిర్యాదు చేసారు ఈ సందర్భంగా వాసరి సాయినాథ్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల బీసీ హాస్టల్ లొ వార్డెన్ అంజు విద్యార్థులకు పురుగుల అన్నం, బల్లి పడ్డ అన్నం తిని చాలా మంది విద్యార్థులకు శరీరం పైన దురదలు, వాంతులు జరిగాయన్నారు.
హాస్టల్ లొ కూరగాయలు కూడ కుళ్ళిపోయినవి పెట్టడం, చింత చారుతో అన్నం పెట్టడం, మెనూ ప్రకారం ఫుడ్ పెట్టడం లేదు. అన్నారు.కరీస్ బాగాలేదు అని వార్డెన్ కు చెప్పితే టీసి తీసుకోని వెళ్ళిపో అని బెదిరించడం చేస్తుంది. అని విద్యార్థులు తెలియజేశారు. విద్యార్థులఆరోగ్యం తో ఆటలాడుతున్న వార్డెన్ నీ తొలగించాలని పిడిఎస్ యూ డిమాండ్ చేస్తుంది. హాస్టల్ భవనం లోకి పెద్ద ఎలుకలు వస్తున్నాయి అని సాయినాథ్ అన్నారు. చదవాలంటే మొదలు ఆరోగ్యంగా ఉండాలి. కాని ఈ హాస్టల్లో ఫుడ్ బాగాలేక అనారోగ్యనికి గురి అవుతున్నారు అని వారు ఆన్నారు. ప్రభుత్వం చొరవ తీసుకోని విద్యార్థులకు పర్మనెంట్ హాస్టల్ భవనం నిర్మించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమం లొ హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మృతికి కారణమైన నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

బూర్గంపహాడ్, బతుకమ్మ :వణ్యప్రానుల ను వేటాడేందుకు అమర్చిన కరెంట్ తీగలు తగిలి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మృతి కి కారకులను బూర్గంపహాడ్ పోలీసులు అరెస్ట్ చేసారు..ఈనెల 11 రాత్రి నకిరేపేట అటవీ ప్రాంతంలో కొంతమంది వ్యక్తులు అక్రమంగా అడవి జంతువులను విద్యుత్ షాక్ తో చంపడానికి వైర్లను అమర్చినారని సమాచారం రాగా ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బానోతు నవీన్,తన డిప్యూటీ రేంజ్ ఆఫీసర్,తోటి సిబ్బందితో కలిసి ప్రదేశానికి వెళ్లరు.అట్టి వ్యక్తుల గురించి వెతుకుతుండగా విద్యుత్ వైర్ తగిలి షాక్ తో నవీన్ మృతి చెందగా, డిఆర్ఓ అనార్కలి ఫిర్యాదు మేరకు ఇట్టి నవీన్ మృతికి కారకులైన ఆవుల నాగిరెడ్డి, దాసరి నరేష్, తాటి వీరబాబు లపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.అటవీ జంతువులను వేటాడటానికి అక్రమంగా విద్యుత్ తీగలను అమర్చిన నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టగా సోమవారం లక్ష్మీపురం గ్రామంలోని ఆవుల నాగిరెడ్డి ఇంట్లో అతనితో పాటు దాసరి నరేష్,తాటి వీరబాబు లను ఉన్నారనే సమాచారంతో పోలీసులు వెళ్ళగా పారిపోతున్న అట్టి ముగ్గురిని పట్టుకోవడం జరిగింది. పట్టుకున్న ముగ్గురు వ్యక్తులు ఇచ్చిన సమాచారం మేరకు నాలుగో నిందితుడైన కన్నదారి అనంతయ్యను నాగినేనిప్రోలు రెడ్డిపాలెంలోని అతని ఇంటి వద్ద అరెస్టు చేయడం జరిగింది.పట్టుబడిన ఈ నలుగురు నిందితుల వద్ద నుండి బైండింగ్ వైరు,కర్రలను పాతడానికి ఉపయోగించిన గడ్డపలుగు, ఖాళీ క్వార్టర్ సీసాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఎవరైనా అటవీ జంతువులను వేటాడటానికి అక్రమంగా విద్యుత్ తీగలను అమర్చి అమాయక జంతువుల ప్రాణాలు ఈ విధంగా అధికారుల ప్రాణాలను పోవడానికి కారణమైతే చట్ట పరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.పట్టుబడిన ఇట్టి నలుగురు నిందితులను జ్యూడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టునకు తరలించారు



# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

### -మంత్రి పొంగులేటిని కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు



హైదరాబాద్, బతుకమ్మ : జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపుపై రాష్ట్ర ప్రభుత్వం తన విధానాన్ని స్పష్టంగా ప్రకటించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) డిమాండ్ చేసింది. సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపులో జాప్యం చేయడం సరికాదని ఫెడరేషన్ నాయకులు పేర్కొన్నారు.సోమవారం టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ తదితరులు సచివాలయంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి జర్నలిస్టుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మంత్రికి సమర్పించారు.

**కేబుల్, ఐపీ న్యూస్ ఛానళ్లకు అక్రెడిటేషన్ ఇవ్వాలి**

రాష్ట్రంలోని అన్ని కేబుల్ టీవీ న్యూస్ ఛానళ్లకు వెంటనే అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు కోరారు. అదేవిధంగా ఇంటర్నెట్ ప్రోటోకాల్ (ఐపీ) ఆధారిత న్యూస్ ఛానళ్లకు కూడా అక్రెడిటేషన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.కేబుల్ ఛానళ్లకు జిల్లాస్థాయిలో నాలుగు, రాష్ట్రస్థాయిలో 12 అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.

**జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు**

అక్రెడిటేషన్ కార్డులు మంజూరవుతున్నప్పటికీ జర్నలిస్టులకు హెల్త్ కార్డుల విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఫెడరేషన్ నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న తరహాలో అర్హులైన జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్య చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

**అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు**

సుప్రీంకోర్టు తీర్పుతో సంబంధం లేకుండా ప్రభుత్వం చట్టపరమైన మార్గాలను పరిశీలించి అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు కోరారు. విధి నిర్వహణలో లేదా ఇతర కారణాలతో మరణించిన జర్నలిస్టుల కుటుంబాలను కూడా ఈ పథకంలో పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులను గుర్తించి వారికి ప్రత్యేకంగా సహాయం, సంక్షేమ చర్యలు అందించాలని కోరారు.ప్రకటనల పెండింగ్ బిల్లులు చెల్లించాలి.చిన్న, మధ్యత రహా పత్రికలకు గత రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ ప్రకటనల బిల్లులను వెంటనే చెల్లించాలని నాయకులు డిమాండ్ చేశారు. చిన్న, మధ్యతరహా పత్రికలను ప్రభుత్వ ప్రకటనల ఎంపానెల్‌మెంట్‌లో చేర్చి వాటి మనుగడకు సహకరించాలని కోరారు.

**రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్**

సీనియర్, రిటైర్డ్ జర్నలిస్టుల కోసం ప్రత్యేక పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేయాలని ఫెడరేషన్ కోరింది. జర్నలిస్టుల పిల్లలు ఎంతవరకు చదువుకున్నా ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో ఉచిత విద్య అందించేలా ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీ చేయాలని విజ్ఞప్తి చేసింది.అలాగే జర్నలిస్టులందరికీ ఉచిత జీవిత బీమా సౌకర్యం కల్పించాలని, జర్నలిస్ట్ మరణించిన సందర్భంలో వారి కుటుంబానికి రూ.10 లక్షల బీమా పరిహారం అందించే విధంగా పథకాన్ని అమలు చేయాలని కోరారు.జర్నలిస్టుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చినట్లు ఫెడరేషన్ నాయకులు తెలిపారు.మంత్రి పొంగులేటిని కలిసిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి.రవికుమార్, కో-కన్వీనర్లు ఆర్. శ్రీనివాస్ గౌడ్, ఎస్.రవికుమార్ తదితరులు ఉన్నారు.

# ఎంపీ అరవింద్ పై చిల్లర మాటలు మాట్లాడితే ఊరుకునేది లేదు

### నగర బీజేపీ కార్పొరేటర్లు




నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : తెలంగాణ రాష్ట్రంలోనే నిజామాబాద్ జిల్లా బీజేపీ అత్యంత బలంగా ఉందని జిల్లాలో ఇద్దరు ఎమ్మెల్యేలు, 28 మంది కార్పొరేటర్లు, 100కి పైగా సర్పంచులు, లక్షలాది మంది కార్యకర్తలు ఉన్నారంటే అది బలమైన బీసీ నాయకుడు అరవింద్ ధర్మపురి నాయకత్వ బలమేనని అలాంటి ప్రజా నాయకుడిపై చిల్లర మాటలు మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని ఖబడ్దార్ అని బీజేపీ కార్పొరేటర్లు హెచ్చరించారు. జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీజేపీ కార్పొరేటర్లు 35వ డివిజన్ కార్పొరేటర్ ఎర్రం సుధీర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విసిరే బిస్కెట్లకు ఆశపడి కొంతమంది నాయకులు ఈమధ్య ఎంపీ అరవింద్ ధర్మపురి పై కుక్కల్లా మొరుగుతున్నారని అన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తన జీవితంలో ఎప్పుడూ ప్రజా ఉద్యమాల్లో పాల్గొనలేదు, ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన చరిత్ర కూడా ఆయనకు లేదని విమర్శించారు.బాల్కొండకు చెందిన ఈరవత్రి అనిల్ గతంలో సినీ నటుడు చిరంజీవి పుణ్యమా అని ఒకసారి గెలవడం తప్ప, ఆ తర్వాత ఏనాడూ ఎన్నికల్లో గెలవలేదని అలాంటి వ్యక్తి తన రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికే ఎంపీ అరవింద్ పై చిల్లర మాటలు మాట్లాడుతున్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులకు సవాల్ విసురుతున్నామని మహేష్ కుమార్ గౌడ్ తన జీవితంలో కనీసం కౌన్సిలర్‌గా లేదా కార్పొరేటర్‌గా కూడా గెలవలేదని నగరంలోని బీజేపీ గెలిచిన 28 డివిజన్లలో ఆయన ఎక్కడ పోటీ చేస్తారో చెబితే ఆ డివిజన్ కార్పొరేటర్‌తో రాజీనామా చేయించి ఎన్నికలకు వెళ్తామని ప్రజల్లో మహేష్ కుమార్ గౌడ్ స్థాయి ఏంటో అప్పుడు తెలుస్తుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. రోడ్లపై పరుగెత్తించి కొడతాం, ఇళ్లపై దాడి చేస్తాం అంటే బీజేపీలో ఉన్న కరుడుగట్టిన కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని, ఎంపీ అరవింద్ ఎల్లప్పుడూ జిల్లా అభివృద్ధి గురించే ఆలోచిస్తారు తప్ప చిల్లర రాజకీయాలు చేయరన్నారు. కొడంగల్, ఖమ్మం నియోజకవర్గాలకు నిధులు ఇస్తున్నప్పుడు నిజామాబాద్ జిల్లాకు ఎందుకు నిధులు తేవట్లేదని? పీసీసీ అధ్యక్షుడిగా ఉండి జిల్లాకు కనీసం కోటి రూపాయల ప్రత్యేక నిధులైనా తెచ్చారా? ఉద్యోగాలు లేవు, అభివృద్ధి లేదు, రైతుల గోడు పట్టించుకునే నాథుడే లేడని ఇంతటి అసమర్థ పాలనను ఎప్పుడూ చూడలేదన్నారు. అనంతరం 22వ డివిజన్ కార్పొరేటర్ సాయి వైష్ణవి మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీకి 28 అత్యధిక స్థానాలు సాధించినప్పటికీ కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు అక్రమంగా పొత్తు పెట్టుకుని మేయర్ పీఠాన్ని దక్కించుకున్నాయన్నారు. కాంగ్రెస్ మేయర్ అయితే నగరాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పిన మహేష్ కుమార్ గౌడ్, ఇప్పటివరకు ఏం అభివృద్ధి చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నివసించే 22వ డివిజన్‌లోనే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని నేను ఓడించానని ఆ ఓటమిని జీర్ణించుకోలేక మహేష్ కుమార్ గౌడ్ మా డివిజన్‌లో ఎలాంటి అభివృద్ధి పనులు జరగకుండా బెదిరింపులకు దిగుతూ అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఆయనకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, తన కార్పొరేటర్ పదవికి రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నానని మళ్ళీ పోటీకి రావాలని లేదంటే మీ వ్యక్తిగత ఈగోలను పక్కనపెట్టి నిజామాబాద్ నగర అభివృద్ధికి, డివిజన్ అభివృద్ధికి సహకరించాలని సవాల్ విసిరారు.
ఈ విలేకరుల సమావేశంలో కార్పొరేటర్లు బెల్లల్ శశాంక్, నిమ్మల శ్రావణ్, కల్పే అర్చన, యాదల నరేష్, ఎస్సి మోర్చ అధ్యక్షులు పురుషోత్తం, నాయకులు సుధా మాటురి, కల్పే చిరంజివి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గోవిందగిరి స్వామి ఆశ్రమంలో

# వైభవంగా నాగుల పంచమి





వేల్పూర్, బతుకమ్మ :శివపార్వతులకు అత్యంత ప్రీతికరమైన శ్రావణమాసంలోని సోమవారం నాగుల పంచమి కలసి రావడంతో వేల్పూర్ శివారులో గల శ్రీ గోవింద గిరి స్వామి దివ్య యోగాశ్రమంలోని శివాలయంలో నాగుల చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. బెంగళూరుకు చెందిన ఆధ్యాత్మిక ధర్మ ప్రచారకులు శ్రీ రాఘవేంద్ర స్వామి ఆధ్వర్యంలో నాగుల పంచమి సందర్భంగా ఆశ్రమ ప్రాంగణంలో గల పుట్ట వద్ద మహిళలు జొన్న పేలాలు, స్వచ్ఛమైన ఆవుపాలను పుట్టలో పోశారు. తదనంతరం శివాలయములో మహా రుద్రాభిషేకం, బిల్వాభిషేకం, గంగాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా శివనామ స్మరణలతో మార్మోగింది. భజన కళాకారులు విశేష భజనలు చేశారు. ఓం నమశ్శివాయ అనే శివ పంచాక్షరి మంత్రాన్ని గంటల తరబడి జపించారు. పూజానంతరం పంచామృతాన్ని భక్తులకు వితరణ చేశారు. ఈ సందర్భంగా శ్రీ రాఘవేంద్ర స్వామి మాట్లాడుతూ మహాశివ పంచాక్షరి నామాల్ని ఎంత ఎక్కువ చదివితే అంత పుణ్యం లభిస్తుంది అని అన్నారు. వేల్పూర్ కు చెందిన బొంపెల్లి హేమలత గంగాధర్ గుప్తా పుణ్య దంపతులు అన్నదానం చేశారు. నాగుల పంచమి వేడుకల్లో అత్యధికంగా మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, శివ భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట బీజేవైఎం వందేమాతర గీతాలాపన

## అడ్డుకున్న పోలీసులు





నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట సోమవారం బీజేవైఎం నాయకులు, కార్పొరేటర్లు వందేమాతర గీతాలాపన చేసేందుకు రాగా పోలీసులు అడ్డుకుని అరెస్టు చేశారు.
ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు వంశీ గౌడ్ మాట్లాడుతూబీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట వందేమాతర గీతాలాపనకు వచ్చామన్నారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియాగాంధీ, మల్లికార్జున ఖార్గేలు వందేమాతరం గీతాన్ని ఆలపించకుండా వెళ్లిపోయారని ఆరోపించారు. అందుకే వందేమాతరం గీతాన్ని ఎలా పాడాలో నేర్పించడానికి వచ్చామన్నారు.1905 బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా వందేమాతర గీతం ఒక రణ నినాదంగా మారి అనేకమంది ప్రజలను చైతన్యవంతం చేసినటువంటి గొప్ప నినాదం వందేమాతరం అని అన్నారు. బంకించంద్ర చటర్జీ దూర దృష్టితో వందేమాతర గీతాన్ని రచించి స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుకు నడిపించాడన్నారు. అటువంటి వందేమాతర గీతానికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి ఒక్క భారతీయుడు మళ్ళీ వందేమాతర గీతాన్ని మదిలో నిలుపుకొని వందేమాతరం చరిత్ర తెలుసుకోవాలని, ఆ స్ఫూర్తి తో ముందుకు వెళ్ళాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పూర్తి వందేమాతరం అధికారిక కార్యక్రమాల్లో పాడాలని చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ఒక వర్గానికి సంతుష్టి కరించాలని ఉద్దేశంతో పూర్తి వందేమాతర గీతాన్ని పాడకుండా అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. భారత స్వాతంత్రం తీసుకురావడం లో కాంగ్రెస్ పార్టీ కృషి ఉందని చెప్పే నాయకులు వందేమాతర గీతాన్ని ఆలపించకుండా,కొంత మంది ఓట్ల కోసం దిగుజారుడు చర్యకు పాల్పడం సిగ్గుచేటని వారన్నారు. వందేమాతర గీతం కుల మతాలకతీతం గా ప్రతి భారతీయుడు ఆలపించాలన్నారు.
ఈ కార్యక్రమంలో కార్పొరేట్లు సుధీర్, చిరంజీవి,శశాంక్, శ్రావణ్ , బీజేవైఎం నాయకులు విపుల్, ప్రశాంత్, రాజశేఖర్, మహేష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ మోర్చా అధ్యక్షులు గా నియామక పత్రం అందుకున్న బొబ్బిలి వేణు గోపాల్



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ :నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. సోమవారం ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథులుగా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ,బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె. లక్ష్మణ్ ,రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచందర్ రావు పాల్గోనడం జరిగింది అలాగే బిజెపి ఓబీసీ మోర్చా నిజామాబాద్ జిల్లా అధ్యక్షులుగా బొబ్బిలి వేణు గోపాల్ ని నియమించినందున వారికి రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షులు ఆనంద్ గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేయడం జరిగింది.



# ముసాయిదా ఓటరు జాబితా విడుదల

## సెప్టెంబర్ 16లోగా క్లెయిమ్‌లు, అభ్యంతరాలు, మార్పులు, సవరణలకు దరఖాస్తు చేసుకోవాలి

## కలెక్టర్ భవేష్ మిశ్రా



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా నిజామాబాద్ జిల్లా ముసా యిదా ఓటరు జాబితాను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేష్ మిశ్రా సోమవారం విడుదల చేశా రు. ముసాయిదా ఓటరు జాబితాలో తమ పేరు, ఇతర వివరాలను ప్రతి అర్హత కలిగిన ఓటరు పరిశీలించుకో వాలని ఈ సందర్భంగా సూచించా రు. ఓటరు జాబితాలో పేరు లేకపో యినా, వివరాల్లో తప్పులు ఉన్నా లేదా మార్పులు, సవరణలు అవస రమైనా సెప్టెంబర్ 16, 2026లోగా సంబంధిత ఎన్నికల అధికారులను సంప్రదించి నిర్ణీత విధానంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపా రు.జిల్లాలో ఎస్ఐఆర్ - 20 26 ప్రక్రియకు పూర్వం 14,39, 734 మంది ఓటర్లు ఉండగా, స్పెష ల్ ఇంటెన్సివ్ రివిజన్ తరువాత 17-08-2026 నాటికి జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ముసాయిదా జాబితా ప్రకా రం మొత్తం 12,28,064 మంది ఓటర్లు ఉన్నారని వివరిం చారు. వీరిలో 5,83,035 మంది పురుషులు, 6,44,987 మంది మహి ళలు, 42 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారని అన్నారు.. ముసాయిదా జాబితా ప్రకారం నియోజ కవర్గాల వారీగా ఓటర్ల వివరాలు

ఆర్మూర్ : 1,89,457
బోధన్ : 1,95,344
బాన్సువా ఓడ: 1,76,449
నిజామాబాద్ అర్బన్ : 2,24,979
నిజామాబాద్ రూరల్ : 2,33,578
బాల్కొండ : 2,08,257

జాబితాలో పేరు పరిశీలించుకోవాలి
అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడటంతో పాటు, అనర్హుల పేర్లు లేకుండా పారదర్శకమైన, తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించడమే లక్ష్యంగా ఎన్నికల సంఘం మార్గద ర్శ కాలను అనుసరిస్తూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ ను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ భవేష్ మిశ్రా స్పష్టం చేశారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు ముసాయిదా జాబితా లో పేరు పరిశీలించుకోవా లని సూచించారు. పేరు లేని అర్హత కలిగిన వ్యక్తులు, అలాగే ఓట రు వివరాల్లో మార్పులు లేదా సవర ణలు కోరుకునే వారు నిర్ణీత గడువు లోగా క్లెయిమ్‌లు, అభ్యంత రాలు లే దా సవరణలకు దరఖాస్తు చేసుకో వాలని అన్నారు. ముసా యిదా ఓటరు జాబితాపై అందిన క్లెయిమ్ లు,అభ్యంతరాలను నిబం ధనల ప్రకారం పరిశీలించి తుది ఓటరు జాబితా రూపొందిస్తామని తెలిపారు.

## డిఈఓను కలిసిన ఎస్సీ ఎస్టీ సంఘం జిల్లా శాఖ



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :ఎస్సీ ఎస్టీ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖాధికారి పార్సీ అశోక్ ను సోమవారం కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని కోరారు. ఇటీవల వర్క్ అడ్జెస్ట్ మెంట్ కింద చేస్తున్న డిప్యూటేషన్ సజావుగా పారదర్శకంగా నిర్వహించి అవసరం ఉన్నచోట విద్యార్థు లకు న్యాయం చేయాలని కోరారు. దీంతో పాటు జిల్లా వ్యాప్తంగా 112 ఫ్రీ ప్రైమరీ పాఠశాలలో వెంటనే టీచర్ ఆయాలను నియమిం చాలని వేరే జిల్లాల్లో నియామక పత్రాలు అందించినప్పటికీ నిజామా బాద్ జిల్లాలో మాత్రం ఇప్పటివరకు నియామక పత్రాలు అందించ కపోవడంతో పూర్వ ప్రాథమిక పాఠశాలలో సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసిన వారిలో సంఘం జిల్లా అధ్యక్షులు రామచందర్ గైక్వాడ్, వ్యవస్థాపక అధ్యక్షులు మోతే సాయన్న, రాష్ట్ర కోశాధికారి నాంది సుశీల్ కుమార్, ప్రధాన కార్యదర్శి భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

### ధ్యాన లింగేశ్వరాలయంలో

## ఘనంగా నాగుల పంచమి



భీంగల్, బతుకమ్మ :భీంగల్ పట ్టణంలోని అయ్యప్ప నగర్ ధ్యాన లింగేశ్వర ఆలయంలో శ్రావణ మాసం తొలి సోమవారం కావడం తో దర్శనానికి భక్తులు బారులు తీరారు. ఆలయ అర్చకుడు పండా ర్కర్ అమర్ రావు పంతులు ప్రభాత వేళలో శివలింగాన్ని అందంగా అలంకరించి అభిషేకం చేశారు. తదనంతరం రుద్రాభిషేకం, అఖండ రుద్రార్చ నతో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అష్టోత్తర పూజలు చేసి భక్తులకు హారతి ఇచ్చారు. భక్తులు శివలింగాన్ని దర్శించుకుని ఆలయ ప్రాంగణంలో గల పుట్టలో ఆవు పాలు పోసి దీర్ఘసుమంగ ళత్వాన్ని కోరుకున్నారు. ఈ సంద ర్భంగా ఆలయ అర్చకుడు అమర్ రావు మాట్లాడుతూ శ్రావణమాసం శివపార్వతులకు అత్యంత ప్రీతికరమైన మాసం. శివలింగానికి బిల్వ పత్రాలను సమర్పించి అభిషేకం చేస్తే ఎన్నో జన్మల పుణ్యఫలం లభిస్తుంది అని అన్నారు. నాగుల పంచమి వేడుకల్లో పట్టణంలోని సుమంగళి మహిళలు, అయ్యప్ప నగర్ కాలనీకి చెందిన శివ భక్తులు తదితరులు పాల్గొన్నారు



# పాఠశాల ఆరోగ్యం బలోపేతం చేద్దాం

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రాజశ్రీ

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : జిల్లా వైద్య ఆరోగ్య శాఖలోని రాష్ట్రీయ బాల స్వస్థ ఆరోగ్య కార్యక్రమంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రాజశ్రీ సోమవారం వైద్యాధికారి కార్యాలయం లోని సమావేశ మందిరంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొబైల్ హెల్త్ టీమ్లు జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, అంగన్వాడి సెంటర్లలో సంవత్సరానికి రెండుసార్లు ఆరు నెలలకు ఒకసారి పాఠశాల విద్యార్థుల ఆరోగ్యాన్ని పరీక్షించి, చికిత్స అందించి, ప్రత్యేక వైద్య సేవల కోసం అనారోగ్య విద్యార్థులను నిజామాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో గల డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ నకు క్రమం తప్పకుండా రిఫర్ చేయాలని, రిఫర్ చేసిన విద్యార్థులను తరచూ ఏఎన్ఎంలు, ఆశాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారుల చేత ఫాలో అప్ చేయాలన్నారు. మొబైల్ హెల్త్ టీం లో ఉన్నటువంటి సభ్యులందరికీ వైద్యాధికారి టీం లీడర్ గా వ్యవహరిస్తూ ప్రతిరోజు వారి ప్రణాళిక కనుగుణంగా సమయానికి పాఠశాలలను గాని అంగన్వాడీ సెంటర్లను గాని సందర్శించి విద్యార్థులందరినీ వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స అందించిన తర్వాత వెళ్లాలన్నారు. ఒకవేళ ఏదైనా పాఠశాలలో బాలబాలికల సంఖ్య ఎక్కువగా ఉన్నచో రెండు రోజులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. పాఠశాల కానీ అంగన్వాడి సెంటర్ కు కానీ వెళ్లేముందు ముందు రోజు వారికి సమాచారాన్ని అందించాలని, ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన తర్వాత ఏ వ్యాధితో బాధపడేవారు ఎంతమంది ఉన్నారు అని వారి సందర్శన రిజిస్టర్ లో నమోదు చేయాలని, రికార్డుల్లో ఎంట్రీ చేయాలన్నారు. కేవలం హైట్ వెయిట్ మాత్రమే కాకుండా బీఎంఐ క్యాలిక్యులేషన్, అబ్ స్ట్రక్ట్ కూడా రాయాలన్నారు. క్యాన్సర్ కేసులు చికిత్స తీసుకుంటున్న వాటిని గుర్తించి డైలీ క్యాన్సర్ కేర్ సెంటర్ కు రిఫర్ చేయాలన్నారు. అనుమానిత క్యాన్సర్ కేసులు అన్నింటిని ఆశాలు ఏఎన్ఎంలు, ఆర్బీఎస్కె సిబ్బంది ద్వారా డైలీ క్యాన్సర్ కేర్ సెంటర్కు ప్రిఫర్ చేయాలన్నారు. మానసిక ఆరోగ్యానికి సంబంధించి విద్యార్థుల్లో ఎవరిలో అయినా అసాధారణ నడవడిక, ఒంటరితనం, ఈ కేసులు ఎక్కడుంది వ్యసనాలకు బానిస కావడం, గంజాయి టొబాకో లాంటి వాటికి అలవాటు పడడం, డ్రగ్స్ ను తీసుకోవడం లాంటి దురాలవాట్లకు బానిస అయిన వారిని గుర్తించే డిస్టిక్ మెంటల్ హెల్త్ ఆఫీసర్ కు 14416 అనే టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సమాచారం అందించడం, సమస్యలకు



పరిష్కారం జిల్లా సైకియాట్రిస్ట్ వైద్యుల చేత తెలుసుకొని చికిత్స తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కె ప్రోగ్రాం అధికారి డాక్టర్ అశోక్, జిల్లా ఉపా వైద్యాధికారులు డాక్టర్ సికందర్ నాయక్, డాక్టర్ విద్య , డాక్టర్ రవీందర్ సార్, ఎం సి హెచ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవ్య, డిస్ట్రిక్ట్ మెంటల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రవితేజ, డిస్టిక్ క్యాన్సర్ కేర్ ఉ పాలిఏ టివ్ కేర్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చైతన్య, డి ఈ ఐ సి మేనేజర్ సచిన్, డిప్యూటీ డెమో దురారావు, డి హెచ్ ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు, వివిధ ఆర్బీఎస్కె మొబైల్ టీమ్ల వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## భిక్నూర్ టోల్ గేట్ వద్ద బైక్ దొంగల అరెస్ట్

### 3 బైక్లు, 3 ఫోన్లు స్వాధీనం

బతుకమ్మ భిక్కనూరు:భిక్నూర్ టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీల్లో బైక్ దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు నిందితులను భిక్నూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుండి 3 బైక్లు, 3 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే రాజంపేట మండలం శివాయిపల్లికి చెందిన శివరాత్రి శంకర్ (38)అతని తమ్ముడు కృష్ణ భిక్నూర్ టోల్ ప్లాజా వద్ద్ఘాబుంంఅశీఅ ్రాశ్రీబం ీూా10ఘూా0322 బైక్ను, అహ్మద్ కాలేజ్ సమీపంలో గేట్ తాళం పగలగొట్టి +శ్రీఖఎశీబతీ యా16జుణ9299 బైక్ను దొంగిలించినట్లు ఒప్పుకున్నారు. గతంలో ఛ్టుయిఖయ దీశీఇవతీ ీూా29జ7122 బైక్ను కూడా దొంగిలించామని చెప్పారు. దొంగిలించిన బైక్లను హైదరాబాద్లో విక్రయించేందుకు వెళ్తుండగా టోల్ గేట్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. నిందితుల వద్ద నుండి ఘాబుంంఅశీఅ ్రాశ్రీబం, +శ్రీఖఎశీబతీ, ఛ్టుయిఖయ దీశీఇవతీ బైక్లతో పాటు +×వూా కీప్యాడ్, =వసఎఱ, +×ూచీజుజు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించామన్నారు. ఇతర దొంగతనాల్లో వారి ప్రమేయంపై దర్యాప్తు కొనసాగుతోందని ఎస్సై అనిల్ తెలిపారు.



## ఫేక్ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్తో పొత్తుల ఇల్లు రిజిస్ట్రేషన్

### ప్రయివేట్ ఫైనాన్స్లో కుదువబెట్టి లోన్ తీసుకొన్న ఘనుడు

### ఫైనాన్స్ లీగల్ నోటీసుతో బయటపడ్డ బండారం



నిజామాబాద్ క్రైం, బతుకమ్మ :అన్నదమ్ముల ఆస్తి పంపకంలో నడ్పి అన్నకు తనకు పొత్తుల వచ్చిన ఇల్లును అన్నకు తెలియకుండా తమ్ముడు ఫేక్ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ను సృష్టించి దొంగ రిజిస్ట్రేషన్ చేసుకొని ఫైనాన్స్ లో కుదువబెట్టిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. భాధితుడు గోపు నవీన్ తెలిపిన వివరాల మేరకు ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కమ్మర్ పల్లి మండలం బషీరాబాద్ గ్రామానికి చెందిన గోపు కిషన్, రాధాబాయి లకు ముగ్గురు కొడుకులు, ఇద్దరు కూతుళ్లు ఐదుగురు సంతానం కాగా కూతుళ్లకు పెండ్లిళ్లు చేసి కొడుకులకు ఆస్తులను సమానంగా పంపకం చేశారు. పంపకంలో బషీరాబాద్ లోని ఇల్లు పెద్ద కొడుకు గోపు దినేష్ కు రాగ, నిజామాబాద్ లో గల ఇల్లు నడ్పి కొడుకు గోపు నవీన్, చిన్న కొడుకు గోపు సంతోష్ లకు పంచారు. ఇద్దరు పొత్తుల వచ్చిన నిజామాబాద్ లోని ఇల్లును చిన్న కొడుకు సంతోష్, తన అన్నకు తెలియకుండా తాను ఒక్కడినే తన తల్లిదండ్రులకు సంతానం అని ఫేక్ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ను నిజామాబాద్ తహసీల్దార్ ఆఫీస్ నుండి తీసుకొన్నట్లు సృష్టించాడు. ఆ పొత్తుల ఇల్లు తన తల్లి రాధాబాయి పేరున ఉండగా ఆమె డెత్ సర్టిఫికెట్ కూడా జిల్లా కేంద్రం నుండి తీసుకొన్నట్లు ఫేక్ సర్టిఫికెట్ ను సృష్టించుకొన్నాడు. ఈ రెండు ఫేక్ సర్టిఫికెట్ లను పెట్టి సదరు ఇల్లును తన తల్లి తర్వాత తానేనని తన భార్య గోపు కవిత పేరున గిఫ్ట్ డీ డీ రిజిస్ట్రేషన్ చేయించాడు. ఆ రిజిస్ట్రేషన్ కాగితాలను ఓ ప్రయివేట్ ఫైనాన్స్ కంపనీకి మార్టగేజ్ చేయించి రూ. 30 లక్షల ఋణంను నిందితుడు తీసుకొన్నాడు. ఈ నకిలీ మోసం జరిగింది యేండ్లు గడుస్తున్న విషయం మోసగాని అన్న నవీన్ కు తెలియదు. ఇటీవలే సదరు ఫైనాన్స్ వాళ్ళు నిజామాబాద్ లోని ఆ పొత్తుల ఇంటికి నోటీసును అతికించడంతో అసలు బండారం బయటపడింది. విషయాన్నీ తెలుసుకొన్న భాధితుడు నవీన్ సంఘటన పైన పూర్తి వివరాలు సేకరించగ విషయాలన్నీ బైటపడ్డాయి. వెంటనే స్థానిక టూ టౌన్ లో ఫిర్యాదు చేయగ స్పందించిన పోలీసులు ఘరాన మోసగాడైన సంతోష్, ఆయన భార్య కవితలపై కేసు నమోదు చేసి ఇన్వెస్టిగేషన్ చేస్తున్నారు.

# గ్రేటర్ హైదరాబాద్లో లక్ష ప్రాపర్టీలు బ్లాక్ లిస్ట్లో ...

### రూ.లక్ష కోట్లకు పైగా విలువైన ఇళ్లు, స్థలాలు, ఆస్తులు నిషేధిత జాబితాలోకి... హైదరాబాద్ పరిసర ప్రాంతాల బ్యాంకు లు.. ఫైనాన్స్ సంస్థల గగ్గోలు

హైదరాబాద్, బతుకమ్మ :ప్రభుత్వం తెచ్చిన నిషేధిత భూముల 22-ఏ జాబితా హైదరాబాద్ వాసులను కలవర పెడుతుంది.గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా లక్షలాది అపార్ట్మెంట్లు, స్థలాలు, కమర్షియల్ కాంప్లెక్స్లను 22-ఏ లో చేర్చిన జాబితా బయటకు రావడం తో ప్రజల ఆందోళన కు కారణం అయింది.దశాబ్దాల క్రితం అన్ని అనుమతులతో కొనుగోలు చేసిన ఆస్తులను ఉన్నట్టుండి ప్రభుత్వం బ్లాక్ లిస్ట్లో పెట్టడంతో దిక్కుతోచని స్థితిలో యజమానులు.ఆస్తులను అమ్ముకోలేక కలెక్టరేట్ల చుట్టూ, రిజిస్ట్రేషన్ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న యజమానులు.జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, గచ్చిబౌలి, షేక్పేట్, అమీర్పేట్, ఖైరతాబాద్, పంజగుట్ట, శ్రీనగర్ కాలనీ, ూ= నగర్, ఎర్రగడ్డ, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, శంషాబాద్, మహేశ్వరం, పటాన్ చెరు, రామచంద్రాపురం, అమీన్పూర్, బహుదూర్పల్లి, కుత్బుల్లాపూర్, మల్కాజ్గిరి, ఉప్పల్ వంటి ఖరీదైన ప్రాంతాల్లోనే ప్రాపర్టీస్ బ్లాక్ లిస్ట్. గత ప్రభుత్వం ఎన్నికలకు ముందు కొన్ని జీవో లతో నిషేదిత భూములను సక్రమం చేసారు. దానితో చాలామంది వాటిని కొనుగోలు చేసారు. కొందరు నిర్మాణలు చేస్తే, మరి కొందరు వాటిలో కబ్జాలో ఉన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 22-ూతో లక్షల ప్రాపర్టీస్ నిషేధిత జాబితాలో 54 శాతం కేవలం హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్గిరి, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల ఆస్తులే ఉన్నాయి.ఈ ఆస్తులపై ఇప్పటికే హోమ్ లోన్స్, మార్టగేజ్ లోన్స్ ఇవ్వగా, ఇప్పుడు రిజిస్ట్రేషన్లు ఆగిపోవడంతో బ్యాంకులు సైతం ఆందోళన చెందుతున్నాయి.

### పొరపాట్లు జరిగాయి.. సరిదిద్దుతాం...

### రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ప్రైవేట్ ఆస్తులను నిషేధిత జాబితాలో నుంచి తొలిగిస్తాం. ప్రభుత్వం ఆస్తులుకు నష్టం కలుగకుండా 22-ఏ నిషేధిత జాబితాలో చేరిన భూములను తిరిగి క్రమబద్ధికరిస్తాం. 22-ఏ జాబితాలో పొరపాట్లు జరిగాయాని తెలిపారు.కేసు బై కేసును క్లియర్ చేయాలనీ ఆదేశాలు ఇచ్చాము. పిర్యాదు లకోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు.